**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 10-03-2025** **సమయం: 18.10 P.M.**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రంలో ఎమ్మెల్యేల కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు జరగనున్న ఎన్నికలకు అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థులు తమ నామినేషన్లను ఈ రోజు దాఖలు చేశారు.
2. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పరువు హత్య కేసులో నల్గొండ SC ST కోర్టు ఒక దోషికి మరణ శిక్ష, మిగిలినవారికి జీవిత ఖైదు విధించింది.
3. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదనంగా 51 వేల 462 కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఆమోదం కోరింది.
4. మహిళా సంఘాల కోసం తీసుకున్న బ్యాంకు రుణాలపై ప్రభుత్వం వడ్డీ చెల్లించడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను మహిళా శిశు అభివృద్ధి మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఖండించారు.

……………………………………..

**MLC:** రాష్ట్రంలో ఎమ్మెల్యేల కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు జరగనున్న ఎన్నికలకు నామినేషన్ల గడువు ఈ రోజుతో ముగిసింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థులు తమ నామినేషన్లను ఈ రోజు దాఖలు చేశారు. కాంగ్రెస్ తరఫున అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్ నామినేషన్లు దాఖలు చేయగా, కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుంచి దాసోజు శ్రవణ్ నామినేషన్లు సమర్పించారు. కాంగ్రెస్ అభ్యర్థుల వెంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నారు. కాగా రేపు నామినేషన్లను పరిశీలిస్తారు. 13 వ తేదీ మధ్యాహ్నం వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి గడువు ఉంది. ఐదు స్థానాలకు ఐదుగురి కంటే ఎక్కువ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తే ఈ నెల 20న ఎన్నికలు నిర్వహిస్తారు. లేని

పక్షంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తారు. తెలంగాణ శాసనసభ్యులు ఎన్నుకున్న ఐదుగురు సభ్యుల పదవీకాలం ఈనెల 29వ తేదీన ముగియనుంది. ఐదు ఖాళీలకు ఎన్నికలు మార్చి 20వ తేదీన జరుగుతాయి.

**DEATH SENTENCE:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ ఎస్టీ కోర్టు ఈ రోజు తుది తీర్పు వెలువరించింది. కేసులో ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు మరణ శిక్ష విధించగా మిగిలిన ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధించింది. తన కుమార్తెను కులాంతర వివాహం చేసుకున్నాడనే కారణంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ ను హత్య చేయించారని కేసు నమోదయింది. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధం చట్టం, IPCలో 302 120 b 109, భారత ఆయుధాల చట్టం 1959 కింద వివిధ సెక్షన్లలో ఈ తీర్పు వెలువరించారు. గర్భవతి అయిన తన భార్య అమృతతో కలిసి ఆసుపత్రి నుంచి తిరిగి వస్తుండగా 2018 సెప్టెంబర్ 14వ తేదీన ప్రణయ్ పై దాడి చేసి హత్య చేశారు. అమృత తండ్రి మారుతి ప్రణయ్ ను హతమార్చేందుకు అస్ఘర్ అలీ అనే ఉగ్రవాదికి డబ్బు చెల్లించారు. ఈ విచారణ దాదాపు ఆరేళ్లపాటు జరిగింది. ప్రధాన నిందితుడైన మారుతీరావు 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకోగా అన్ని సాక్షాదారాలు పరిశీలించిన కోర్టు ఏ టు సుభాష్ శర్మ కి మరణశిక్ష ఏ త్రీ అస్ఘర్ అలీకి ఇతరులకు జీవిత ఖైదు విధించింది.

**CS:** ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో

వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

**GROUP I:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టిజిపిఎస్సి గ్రూప్ 1 మెయిన్ పరీక్షల ప్రొఫెషనల్ మార్కులు ఈరోజు విడుదల చేసింది. ఈ మార్కులు టీజీపిఎస్సి అధికారిక వెబ్సైట్ అయిన టిఎస్పిఎస్సి డాట్ జివోవి డాట్ ఇన్ అనే వెబ్సైట్ లో అందుబాటులో ఉంటాయి. గ్రూప్ వన్ మెయిన్ పరీక్ష అక్టోబర్ లో జరగగా 21 వేల తొంబై మూడు మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈనెల 24వ తేదీ కల్లా అభ్యర్థులు రికౌంటింగ్ దరఖాస్తు చేసుకోవచ్చు వెయ్యి రూపాయల రుసుము చెల్లించవలసి ఉంటుంది అన్ని రీ కౌంటింగ్ దరఖాస్తులను పరిష్కరించిన తర్వాత జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ ప్రకటిస్తారు.

**SAFETY WEEK:** 54వ జాతీయ సురక్షిత వారోత్సవాలను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు మార్చి 4 10 తేదీల మధ్య వార్షికంగా జరిపే ఈ మహోత్సవాలను వివిధ రంగాల్లో భద్రత సంబంధమైన అవగాహన పెంచేందుకు నిర్వహిస్తారు. ఈ ఏడాది వికసిత్ భారత్ కోసం భద్రత స్వస్థత అనే ఇతివృత్తంతో వారోత్సవాల నిర్వహిస్తున్నారు.

**బ్రేక్ :**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

**LS GRANTS:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదనంగా 51 వేల 462 కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఆమోదం కోరింది. సప్లిమెంటరీ డిమాండ్ ఫర్ గ్రాంట్స్ రెండో విడతను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు లోక్ సభకు సమర్పించారు బడ్జెట్ సమావేశాల రెండో విడత ఈరోజు ప్రారంభమైంది. అదనంగా 6,78,58 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తానని ప్రభుత్వం కోరగా దానిలో 6,27,44 కోట్ల రూపాయలకు మ్యాచింగ్ ఆదా రిసిట్లు ఉంటాయి అదనపు వ్యయంలో 12 వేల కోట్ల రూపాయలు ఎరువుల సబ్సిడీ గాను 12,449 కోట్ల రూపాయలు సమీకృత పింఛనుతో సహా ప్రభుత్వ ఉద్యోగుల పింఛను కోసం ఖర్చు చేస్తారు మొత్తం వ్యయంలో 8476 కోట్ల రూపాయలు రక్షణ పింఛన్లు 532 కోట్ల రూపాయలు టెలీ కమ్యూనికేషన్ శాఖ మొదలైన వాటికి ఖర్చు చేస్తారు.

**SLBC:** నాగర్ కర్నూల్ జిల్లా SLBC సొరంగంలో సహాయ చర్యల గురించి డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్, సహాయక చర్యల్లో పాల్గొంటున్న విభాగాల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆదివారం నాడు జరిగిన సహాయక చర్యలను సమీక్షించారు. పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని వెలికితీసిన సహాయ బృందాలు పూర్తిస్థాయిలో పాల్గొని పనులను వేగంగా ముగించాలని ఆదేశించారు. ఈ దుర్ఘటనలో గురుప్రీత్ సింగ్ మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , గురుప్రీత్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించారని తెలియజేశారు. ఎస్ ఎల్ బి సి సొరంగం లో కొనసాగుతున్న

సహాయక చర్యల నిర్వహణ కోసం అవసరమైన అన్ని రకాల వనరులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

**PONNAM:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన సర్వే చేసిన సర్వే తరువాత జరుగుతున్న శాసనసభ్యుల ద్వారా ఎంపిక అయ్యే శాసన మండలి అభ్యర్థులను అన్ని పార్టీలు బలహీన వర్గాలకు కేటాయించడం శుభసూచకం అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో పలు అభివృద్ధి కార్యక్రమాల భూమి పూజలలు, ప్రారంభోత్సవాలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన విలేఖరులతో మాట్లాడుతూ ఇదే ఉత్సాహాన్ని తీసుకుని రాబోయే కాలంలో 42 శాతం రిజర్వేషన్ల తో పాటు అందరూ ఐక్యంగా ఉండి సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో ఎదగాలని కోరారు. (BYTE) మరో వైపు , ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలతో BRS, కాంగ్రెస్ ల కుమ్మక్కు రాజకీయాలు స్పష్టం అయిందని రాష్ట్ర BJP ఉపాధ్యక్షుడు NVSS ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పెడితే పిరాయించిన ఎమ్మెల్యే ల స్వరూపం బయట పడేదని అన్నారు. అనర్హత కేసు కు బలం చేకూర్చేది కమ్యూనిస్టు లది తాకట్టు రాజకీయాల అని కాంగ్రెస్ కు సీపీఐ నీ తాకట్టు పెట్టారు అని విమర్శించారు. PTC/PN

**SEETHAKKA:** మహిళా సంఘాల కోసం తీసుకున్న బ్యాంకు రుణాలపై ప్రభుత్వం వడ్డీ చెల్లించడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను మహిళా శిశు అభివృద్ధి మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఖండించారు. . మహిళ శిశు అభివృద్ధి విభాగం డైరెక్టర్ కార్యాలయం నుంచి ఈరోజు ఒక వీడియో సందేశం ఇస్తూ సీతక్క హరీష్ రావు ఆరోపణలను తిరస్కరించారు మహిళలు ప్రస్తుత ప్రభుత్వ పథకాలకు ఇస్తున్న అపారమైన మద్దతును ఆమోదించలేక హరీష్ రావు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

**HEAT WAVE:** రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్య విభాగం ఒక హెచ్చరిక జారీ చేసింది మధ్యాహ్నం 12:00 గంటలు మూడు గంటల మధ్య తీవ్రమైన వేసవి

వేడి నెలకొన్నప్పుడు అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎండలోకి వెళ్లరాదని ఆ సమయంలో మద్యం టీ కాఫీలు తాగవద్దని ఆరోగ్య శాఖ హెచ్చరించింది. ఇదిలా ఉండగా తెలంగాణలో రానున్న మూడు రోజులపాటు ఉదయం పూట అక్కడక్కడ పొగ మంచు నెలకొనే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియచేసింది గరిష్ట ఉష్ణోగ్రతలు రానున్న మూడు రోజుల్లో రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ మేరకు పెరుగుతాయి. **AWARDS:** వేవ్స్ సదస్సులో భాగంగా అసిఫా ఇండియా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సహాయంతో షేర్ఇల్స్ ఆడ్ ఫిలిమ్స్ కి సంబంధించిన అవార్డ్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది అనిమేషన్, వీ ఎఫ్ ఎక్స్, గేమింగ్ సంబంధిత క్షేత్రాల్లో పనిచేసే నిపుణులు విద్యార్థులకు ఈ పోటీలో పాల్గొనే అవకాశం ఉంది మన దేశ వినోద పరిశ్రమలో అత్యుత్తమ ప్రమాణాలు సృజనాత్మకతను ప్రతిఫలించే కొత్త ఆలోచనలను సమర్పించవలసిందిగా ఈ ఏడాది వేవ్స్ మొదటి సంచిక పిలుపునిచ్చింది తొలిసారిగా ప్రపంచ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ శిఖరాగ్ర సదస్సు WAVES భౌగోళిక మీడియా వినోద పరిశ్రమను భారత్ కు తీసుకుని వచ్చేందుకు ముంబైలో మే ఒకటో తేదీ నుంచి నాలుగో తేదీ వరకు జరగనుంది.

**KAVITHA:** గత 15 నెలల్లో ఋణాలుగా తీసుకున్న లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయమై శ్వేత పత్రం వెలువరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రానున్న బడ్జెట్ సమావేశాల్లో ఈ శ్వేతపత్రం సమర్పించాలని ఆమె డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించి తన ప్రభుత్వ వైఫల్యాన్ని దాచిపెట్టేందుకు తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ఆమె అన్నారు తెలంగాణ ఆర్థిక సంక్షోభంలో ఉందని ఢిల్లీలో ఇటీవల అబద్ధపు వాదన చేసిన ముఖ్యమంత్రి రాష్ట్రం పరుగు దెబ్బ తీస్తున్నారని అన్నారు తెలంగాణ సగటున నెలకు 18 వేల ఐదువందల కోట్ల రూపాయల ఆదాయం గడుస్తుంది అని భారతదేశం బ్యాంకు వెలువరించిన గణాంకాలను ఉటంకిస్తూ ఆమె ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను ఖండించారు.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొన్నారు. ఈ ఉదయం యాదగిరికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి వారిని గవర్నర్ దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న శ్రీ స్వామివారి చక్రస్నానం కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు.



**MLC:**Candidates from Congress, opposition BRS party and CPI filed nominations for the MLC polls under MLA quota in Hyderabad today. Congress MLC candidates Addanki Dayakar, Shankar Naik, and Vijayashanthi filed their nominations. Chief Minister Revanth Reddy, Deputy CM Mallu Bhatti Vikramarka, PCC Chief Mahesh Kumar, along with several Ministers and MLAs, were present. CPI candidate Neelikanti Sathyam while BRS named Dasoju Sravan candidate also filed their nomination papers which is last day today. The scrutiny of nominations will be tomorrow while withdrawal of nominations will be till March 13. The term of five members from Telangana elected by the Members of respective Legislative Assemblies (MLAs) is due to expire on March 29th. The polls for five vacancies will be held on March 20. PTC/HYD 11

**HEATWAVE:** In view of mercury levels on raise in the State, the Health department issued a heatwave advisory today. Residents have been urged to take necessary precautions and avoid exposure to extreme heat, especially between 12 pm and 3 pm. The government has advised residents to stay indoors during peak heat hours and avoid consuming alcohol, tea, and coffee, which can contribute to dehydration. Meanwhile, dry weather is very likely to Prevail over Telangana. Mist/Hazy conditions very likely to prevail during morning hours at isolated pockets over Telangana during next 3 days. Maximum Temperatures likely to rise gradually by 2-4°C during next 3 days. PN 9

**GROUP I:** The Telangana Public Service Commission (TGPSC) has released the Group – I Main exam provisional marks today. The marks of all candidates will be made available on the Commission’s website www.tspsc.gov.in. The TGPSC

conducted the Group-I Main exam in October. A total of 21,093 candidates appeared for Mains examination. Candidates can apply for recounting by 24th of this month on payment of 1000 rupees fee. After resolving all recounting requests, GRL will be declared. PN 7

**SAFETY WEEK:** The 54th National Safety Week is being observed across the country. The week is celebrated between 4th to 10th of this month annually with the aim of raising awareness about safety precautions across various sectors. This year's theme is 'Safety and Well-being Crucial for Viksit Bharat' focusing on the importance of safety for a developed India.NSD 5

-



**DEATH SENTENCE:** The Nalgonda SC/ST District Sessions Court today delivered the final verdict in the sensational Perumalla Pranay honour killing case. The court awarded death sentence to A2 Subhash Sharma, who played a key role in the murder, while the remaining accused were handed over life imprisonment. The verdict was issued under Sections 302, 120B, 109 IPC, the SC/ST Atrocities Act, and the Indian Arms Act, 1959. Pranay was murdered on September 14, 2018, while returning from a hospital with his pregnant wife, Amrutha. The attack was orchestrated by Amrutha's father, Maruthi Rao who hired a terrorist Asghar Ali, to carry out the killing of Pranay who belonged to scheduled caste. The trial, which lasted nearly six years. The prime accused, Maruthi Rao (A1), died by suicide in March 2020. The court, considering all evidence, sentenced A2 Subhash Sharma to death, while A3 Asghar Ali and others received life imprisonment. PTC/NLG12

**LS- GRANTS:** Union Government today sought Parliament's nod to spend net additional 51 thousand 462 crore rupees in the current financial year. The second batch of Supplementary Demands for Grants was tabled by Finance Minister Nirmala Sitharaman in the Lok Sabha on the first day of the second part of the Budget Session. The gross additional spending sought by the government is over six lakh 78 thousand 508 crore rupees of which six lakh 27 thousand 44 crore rupees will be matched by savings and receipts. The additional expenditure includes 12 thousand crore rupees towards fertiliser subsidy and 13 thousand 449 crore rupees towards pension for government employees, including for the Unified Pension Scheme. The total spending also includes defence pension of eight thousand 476 crore rupees and five thousand 322 crore rupees to the Department of Telecommunications among other demands. NSD 12

**CS:** Chief Secretary Santhi Kumari held a meeting with senior officials on the Assembly sessions, which will begin from the 12th of this month. She instructed the officials to coordinate with Assembly officials for promptly sending answers with complete information to all the questions raised by the MLAs and Legislative Council members. Chief Secretary said the concerned secretaries must be present in the budget session to provide correct information and nodal officers should also be appointed department-wise. PN 7



**SLBC:** A high-level review meeting was held by Special Chief Secretary for Disaster and Management, Arvind Kumar to assess the ongoing rescue operations at the SLBC Tunnel in Nagarkurnool district today. The meeting was attended by District Collector Badawat Santosh, Police Superintendent Vaibhav Gaikwad Raghunath, as well representatives from the Army, NDRF, SDRF, Singareni Mines Rescue Team, Rat Miners, South Central Railway and officials from various departments involved in the rescue efforts were also present, according to an official statement. During the meeting, officials reviewed the rescue operations carried out yesterday and lauded the teams for successfully recovering the body of Gurpreet Singh from Punjab. They emphasised the need to continue the remaining relief efforts swiftly and efficiently. Rescue teams were instructed to fully engage in the operations and expedite their completion. PTC/NK 12

**GOVERNOR:** Telangana Governor Jishnu Dev Varma visited renowned Yadagirigutta temple at Yadadri Bhongiri district. He was accorded a grand welcome by temple priests with Poornakumbham. The Governor offered prayers to Lord Lakshmi Narasimha Swamy. As part of his spiritual journey, he also participated in the sacred Chakrasnanam ritual. PTC/YB 5

**KAVITHA:** BRS MLC K Kavitha has demanded that the government present a white paper on the expenditure of 1.5 lakh crore rupees obtained as loans in the last 15 months during the upcoming budget session. She charged Chief Minister Revanth Reddy with misleading the public and tarnishing Telangana's image to

hide his government’s failures. She said Chief Minister falsely claimed in Delhi recently that Telangana is in a financial crisis, projecting the State in a poor light. Kavitha while refuting claims pointed to RBI data, which stated that Telangana generates 18,500 crore rupees monthly revenue on an average. PN 8

**SEETHAKKA:** State Women and Child Welfare Minister Dr Danasari Anasuya Seethakka criticised former Minister and BRS leader T Harish Rao for his remarks that the State government is not paying interest on bank loans taken for women's associations. In a video message from the Director of the Women and Child Welfare Department today. Seethakka dismissed allegations. She accused Harish Rao of spreading lies because he could not accept the overwhelming support women have shown for the current government’s initiatives. PN 7



**AWARDS:** The Awards of Excellence, hosted by ASIFA India and supported by the Ministry of Information and Broadcasting, is a prestigious competition for showreels and AdFilms, open to professionals and students in animation, VFX, gaming and related fields. This year’s WAVES season 1 encourages participants to showcase innovative ideas that embody creativity and excellence in India’s entertainment industry…..The World Audio Visual & Entertainment Summit (WAVES) in its first edition event is a premier global event that aims to bring the focus of the global Media &Entertainment industry to India and connect it with the Indian M&E sector along with its talent. The summit will take place from May 1-4, 2025 at the Jio World Convention Centre & Jio World Gardens in Mumbai. PIB10

**HEADLINES**

1. Candidates from Congress, opposition BRS party and CPI files nominations for the MLC polls under MLA quota in Hyderabad today.
2. The Nalgonda SC/ST District Sessions Court awards death sentence to second accused and life sentence to six others in final verdict in the sensational honour killing case.